Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440352036

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 138 | Friday : 02.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :138 | శుక్రవారం : 02.05.2025 | వెల : 3 | పేజీలు : 4



## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తాం..

# పరిశ్రమలు పెట్టండి

- అమరావతిలో భూముల విలువ పెరిగింది
- వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు.
- 14 ఎఫ్ఎఫ్‌సీలు, 25 ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం శంకుస్థాపన
- ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారు
- అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారు
- ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశా
- మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారు.

**స్వర్ణసాగరం నెల్లూరు**

జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు, 25 ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారని... అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారన్నారు. ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశానని... మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారని.. వారందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అని చెప్పుకొచ్చారు. టీడీపీ సింబల్‌లో పేదలకు గుర్తుగా ఇళ్లు, రైతులకు గుర్తుగా నాగలి, కార్మికులకు గుర్తుగా చక్రం ఉంటుందని.. ఆ చక్రం దేశంలోని ఏ పార్టీ సింబల్‌లో ఉండదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితం చేశామని... భవన నిర్మాణ కార్మికుల పనుల కోసం భవన అనుమతులు - మిగతా3లో



## మీకు అండగా ఉంటాం

- ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తాం
- ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉంది
- భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుంది
- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది
- ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి



## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు

- మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు
- ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్
- కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్

**స్వర్ణసాగరం ములుగు**

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రె గుట్టలను భద్రతా బలగాలు పూర్తిగా స్వాధీనపర్చుకున్నాయి. మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు కొనసాగిస్తున్నాయి. వేల సంఖ్యలో మావోయిస్టులు తలదాచుకున్నారన్న సమాచారంతో.. ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది - మిగతా3లో

## జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకున్నారు

**స్వర్ణసాగరం అమరావతి:**


ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా ఇవాళ(గురువారం) మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వా రా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎని మిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు.

**ఉపాధి శ్రామికులుగా పిలవాలి...**

శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు.



ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు.శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. - మిగతా3లో



## ఎవరినీ వదిలిపెట్టం..

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్!
- 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారు
- మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటే
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుంది
- ఇది మోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టదు

# మోదీ గారు..

## ఈసారైనా అమరావతి కట్టేనా.. లేక మళ్ళీ మట్టేనా..

**స్వర్ణసాగరం విజయవాడ:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా గురువారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీగారు.. ఈసారైనా అమరావతి కట్టేనా .. లేక మళ్ళీ మట్టేనా ..' అంటూ వ్యాఖ్యలు చేశారు. 10 ఏళ్ల క్రితం మట్టి తెచ్చి మన నోట్లో కొట్టారని, మన ఆశల మీద నీళ్ళు చల్లి వెళ్ళారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపనకు వస్తున్న మోదీకి ఇదే అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామన్నారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారి 2015లో తొలి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలు గుర్తు రావాలని అన్నారు.

**మోదీ ఆత్మ విమర్శ చేసుకోవాలి..**

పదేళ్లుగా చేసిన మోసంపై ప్రధాని మోదీ ఆత్మ విమర్శ చేసుకోవాలని వైఎస్ షర్మిల రెడ్డీ అన్నారు. మోదీ ఈ మట్టి సాక్షిగా ప్రమాణం చేసి అమరావతిలో అడుగు పెట్టాలని అన్నారు. మరోసారి ఇలాంటి మోసం చేయనని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీల్లో రాజధాని నిర్మాణం పూర్తిగా కేంద్రం బాధ్యత అని, ఆ బాధ్యతకు కట్టుబడి ఉన్నానని, ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తానని రాసి సంతకం చేయాలన్నారు. 'మాకు అప్పులు వద్దు. మా భావితరాల మీద ఆ భారం వద్దు'. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం బేషరతుగా రూ. 1.50




లక్షల కోట్లను 3 ఏళ్లలో కేంద్రం ఇవ్వాలని షర్మిల కోరారు. అలాగే ఇస్తామని ప్రధాని ప్రకటన చేయాలన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాలని, అలాగే 10 ఏళ్లుగా అమలుకు నోచుకోని విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని షర్మిల అన్నారు.

**అమరావతి పునఃప్రారంభ పనులకు మోదీ శంకుస్థాపన..**

కాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2న ఆయన ఆంధ్రప్రదేశ్‌లలో పర్యటించనున్నారు. అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన - మిగతా3లో




## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!

- కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం!
- ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది.
- మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు వెల్లడి
- నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

# ఏపీ సీడ్స్‌లో మే డే వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
శ్రీకాళహస్తి ఏపీసీడ్స్ కార్యాలయంలో మేడే వేడుకలు చేపట్టారు. ఏపీసీడ్స్ కార్మికయూనియన్ టి.ఎన్.టియుసిలో విలీనం చేసుకొని టిఎన్టియుసి జెండాను ఆవిష్కరణ యూనియన్ నాయకులు ఈశ్వర్ రెడ్డి నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి టిఎన్టియుసి జిందాబాద్ హమాలీల యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఏపీ సీడ్స్ హమాలీల యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సంతోషంగా జరుపుకోవాల్సిఉండగా నేడు కార్మికుల ఉపాధి కోసంఎదురుతెనులతో చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ సీడ్స్ మేనేజర్ వైఖరి మూలంగా పనులు లేకుండా పోయాయని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మునయ్య, గురవయ్య, హరిబాబు, చంగల్ రాయలు, మోహన్, శివ తదితరులు పాల్గొన్నారు..

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
ప్రపంచ139.కార్మికదినం మేడే సందర్భం గా సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలో ఎర్రజెండా ఎగరవేసి ప్రజలకు మితాయిలు పంచి సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సిపిఐ మండల నాయకులు మునస్వామి జెండా ఎగరవేగా ఈ సందర్భంగా సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ. సమాజ అభివృద్ధికి సంపద సృష్టికి శ్రమేమూలమని ఆ శ్రమ చేస్తున్న కార్మికులకు అభివృద్ధి ఫలాలు అందడం లేదని విద్యా వైద్యం సరైన ఆహార భద్రత లేక పేదరికంతో పేదరికంతో పేదరికంతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని ఒకవైపున పెట్టుబడులు పెట్టి శ్రమ దోపిడీ చేస్తున్నవారు కోట్లకు పడగ లెత్తుతున్నారని ఆయన అన్నారు. సిద్ధులు మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న ప్రభుత్వాలు కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను నాలు గు కోట్లుగా కుదించి కార్మిక శ్రామికవర్గాన్ని పొట్ట కొడుతున్నారని స్కీముల పేరు తో శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని కనీస వేతనాలు అందక అధిక ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్ర చంద్ర శేఖర్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎం చంద్ర సిపిఐ మండల నాయకులు తరుణ్ కుమార్ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు వాణిశ్రీ ప్రజా నాట్య మండల నాయకులు బాలగురునాథం కృష్ణమూర్తి ఏవైఎఫ్ మండల మురళి తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఉపముఖ్య మంత్రి కే నారాయణ స్వామిని

# సన్మానించిన వైసిపి నాయకులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
మాజీ ఉప ముఖ్య మంత్రి కే నారాయణ స్వామిని సన్మానించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైయస్సార్సీపి వైద్య విభాగం అధ్యక్షులు కోలార్ ప్రకాష్‌తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరులో శాసనసభ్యులు నల్లారి సుడిగాలి పర్యటన

### కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లారి



**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**
అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని సుడిగాలి పర్యటన చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి. గురువారం ఉదయం పట్టణంలోని సిఎల్ఆర్‌సి కార్యాలయంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కుట్టు మిషన్ల కోసం



దరఖాస్తులు చేస్తున్న మహిళలకు రోజుకు గంట నుండి రెండు గంటలవరకు శిక్షణ పొందాలన సూచనలు ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. అలాగే మరింత మందికి అవ కాశం కల్పించి శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేస్తామని అన్నారు. మహిళలకు ఆర్థికంగా ఆదుకో వడానికి కూటమి ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించిందని అన్నారు. అనంతరం పద్మావతి నగర్‌లో కూటమి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో పాల్గొని తమ చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ అందజేశారు. అనంతరం కొత్త పెన్షన్లు కూడా అమలులోకి వచ్చాయని ఈ నెల నుండి కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు అందజేసి పేదలకు ఆదుకుంటుందని సూచించారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తామని ఏదైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆసుపత్రి సూపర్డెంట్ డా :చంద్రశేఖర్, నూతనంగా ఏర్పడిన కమిటీతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తానని ఆయన వైద్యులతో సూచించారు.

# మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం






**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
మహిళలకు స్వయం ఉపాధి కల్పించివారి అభ్యున్నతికి తోడ్పడుతూ మహిళా సంక్షేమమేధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వరదయ్యపాలెం సచివాలయం1నందు శిక్షణ శిబిరాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పియుగంధర్‌రెడ్డి, నాయకులు ప్రారంభించారు. శిక్షణకోఆర్డినేటర్లు సుమతి, పద్మ, మునిభూషణమ్మలు జ్యోతి ప్రజ్వలన చేశారు. గ్రామాలలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటలో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (టైలరింగ్) కుట్టు మిషన్ కేంద్రాలను తెదేపా మండల అధ్యక్షుడు పియుగంధర్ ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంరక్షణే ధ్యేయంగా, మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు, స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసామని, వీరందరికీ 90 రోజుల పాటు శిక్షణ అందించి అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు. డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ శిక్షణ శిబిరం నందు శిక్షణ పొందే వారందరూ నైపుణ్యాన్ని బాగా పెంపొందించుకోవాలని, నేటితరానికి అనుగుణంగా అదునాతన డిజైన్‌లతో కుట్టే విధంగా శిక్షణ పొందాలని, కచ్చితంగా విధిగా హాజరై శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు మగ వారి సంపాదన మీద మాత్రమే ఆధార పడకుండా వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు మహిళలు స్వయం ఉపాధి సంపాదించుకునే విధంగా ఈ శిక్షణ శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అలానే డ్వాక్రా సంఘాల ద్వారాచిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు లోన్లు అందిస్తుందని,కేంద్ర ప్రభుత్వం కూడా మహిళా సంఘాలకు బ్యాంకురుణాలు అంది స్తుందని మహిళలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి చూపించే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ బసిరెడ్డి, వార్డు మెంబర్ ఫథాన్, సురేశ్ రెడ్డి, రమేష్ రెడ్డి, మోహన్ నాయుడు, నాగా ర్జున్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాహసిల్దార్ కోమల

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
వెదురుకుప్పం మండల డిప్యూటీ తహసిల్దార్ కోమల గత ఏడు సంవత్సరాలుగా సుదీర్ఘకాలం వెదురుకుప్పం మండలంలో డిప్యూటీ తాహసిల్దారిగా పనిచేస్తూ గురువారం రోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా కోమలని టిడిపి మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మోహన్ మురళి, వెదురుకుప్పం జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మహేష్ దేవరగుడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, వర్మ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

### సివిఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్

# యుగంధర్ రెడ్డికి డాక్టరేట్



**వీ.కోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**
పలమనేరు నియోజకవర్గం వీకోట పట్టణంలోని స్థానిక సివిఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేకల యుగంధర్‌రెడ్డికుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగంనందు పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమల సమస్యలు దృక్పథాల అంశంపై వారు సమర్పించిన వ్యాసానికి డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఇతను వి కోట పట్టణంలో విద్యారంగంలో గత 30 సంవత్సరాలుగా సివిఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తూ, ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. వారికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పుర ప్రము ఖులు, వారి శిష్య బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

### వి.కోట హామాలీల ఆధ్వర్యంలో

# ఘనంగా 132వ మేడే సంబరాలు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**
హమాలి కార్మికుల సంక్షేమకోసం " హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి. 1886 సంవత్సరములో మే1వ తేదీ అమెరికా లోని చికాగో నగరంలో 8గంటల పనిదినం కోసంప్రారంభం అయిన పోరాటం ప్రపంచం మొత్తానికి విస్తరించి ప్రపంచ కార్మికులు 8 గంటల పనిని సాధించుకొని విజయం సాధించడ మే కాకుండా అనేక కార్మిక చట్టాలు సాధించిన కార్మికులు ప్రతి సంవత్సరము మే 1వ తేదీన కార్మికుల హక్కుల కోసం,దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా ప్రతిన పూనేరోజు మే డే అని హామాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. చైతన్య నేడు వికోటలో హామలీల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే సమావేశంలో మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొదటిగా అంబేద్కర్ సర్కిల్లో వున్న అంబేద్కర్ విగ్రహానికి చైతన్య హమాలీ యూనియన్ అధ్యక్షులు సంపత్, జిల్లా కార్యదర్శి తంగరాజ్, వికోట కార్యదర్శి అరుణ్, నాయకులు దాము, స్వామినాదన్, భాస్కర్‌ల ఆధ్వర్యంలో..వైయస్సార్ సర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. హామలీల కష్టాలను దృష్టిలో ఉంచుకొని, అసంఘటీత కార్మికులకోసం సంక్షేమ బోర్డును సాధించే వరకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీకోట లోని హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### టిడిపి పార్టీ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ఏర్పాటు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
శ్రీకాళహస్తి పట్టణంలోని 32వ వార్డు బీపీ అగ్రహారం టర్నింగ్ నందు స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బీసీసెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపిపట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మజ్జిగ పంపిణీ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాలయ్య, లోకేష్, వెంకటరమణ, ఎంఎస్ రెడ్డి, దొరబాబు, కె.విప్రతాప్, మురళి, గోపి యాదవ్, గంగిరెడ్డి భాస్కర్, మునయ్య, మహేష్, గంగధరం, అస్లాం, చందు, వెంకటేష్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండల తహసిల్దారును

# ఘనంగా సన్మానించిన వీకోట హమాలీలు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**
వీకోట మండలానికి నూతనంగా విచ్చేసిన మండల తహసిల్దార్ ఉదయ్ సంతోష్‌ను వికోట మండలంలోని హమాలీలు గౌరవంగా కలుసుకొని దృశ్యాలవ పూలమాలతో సత్కరించి మండల తహసిల్దార్‌కి మేడే శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంపత్ కార్యదర్శి తంగరాజ్ అరుణ్ దాము స్వామినాథ పుస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.ముందుగాఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణకుమార్, నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, ఫజల్, కామి వెంకటేశ్వర్లు, వేలూరు రమేష్, అస్లాం, జుమ్లేషా, గౌస్ బాషా, నారాయణ, ముని రెడ్డి, షబ్బీర్, ఉస్మాన్, మస్తన్, ఆటోయూని యన్ నాయకులు దస్తగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో

## భరోసా పింఛన్ల పంపిణి పండుగ కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మే 1వ తేదీ కుప్పం మండలం పైపాల్యం పంచాయతీ గ్రామంలో లబ్ధిదారులకి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, యూనిటీ ఇన్చార్జ్ వెళ్లియప్ప, క్లస్టర్ ఇంచార్జ సత్తేంద్ర శేఖర్,రాష్ట్ర తెలుగు యువత చెక్కునత్తం మణి, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మురళి, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తాం..

# పరిశ్రమలు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

తేలికగా పొందే వీలు కల్పించామన్నారు. నారంపేట ఎంఎస్ఎంఈ పార్కులో నేరుగా పరిశ్రమ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. షెడ్లు, కరెంటు అందుబాటులో ఉంటాయని. కామన్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. 34వేల ఎకరాల్లో అమరావతిని నిర్మించి అక్కడి వారిని కోటీశ్వరులని చేయాలనుకున్నామన్నారు. 29 వేల మంది రైతులు భూములిచ్చారని.. ఎక్కడా రైతుకి అన్యాయం జరగకుండా చూసిన పార్టీ టీడీపీ అని వెల్లడించారు. కొందరికి అభివృద్ధి జరగకూడదని... పుల్లలు పెడుతుంటారని మండిపడ్డారు.

### భవిష్యత్తు ఏఐ దే

నెల్లూరు జిల్లాలో తరతరాలుగా యానాదులు పేదరికంలో ఉన్నారన్నారు. ఏపీలో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. నారంపేట పార్కు వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. 50 ఎంఎస్ఎంఈ పార్కులను ఇక్కడి నుంచే ప్రారంభించామని.. మండలానికో ఎంఎస్ఎంఈ పార్కు తీసుకురావాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉందని... భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని చెప్పుకొచ్చారు. వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతరం కేంద్రంగా అయిదు రీజనల్ హబ్‌లు పెడుతున్నామన్నారు. పరిశ్రమలను విద్యాసంస్థలను అనుసంధానం చేయబోతున్నామన్నారు.



యువత అందరికీ మంచి ఆలోచనలు ఉన్నాయన్నారు. ఉద్యోగం పొందడం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని సూచించారు. ఐటీ వల్ల ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన తెలుగు బిడ్డలు ఉన్నారని... ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

### ఆ బాధ్యత ఆనం దే

పరిశ్రమలకు లోన్లు, అనుమతులు వంటివి సింగిల్ విండో ద్వారా త్వరగా ఇస్తామన్నారు. ప్లగ్ అండ్ ప్లే... ఎంఎస్ఎంఈలో అన్ని సిద్ధంగా ఉంటాయన్నారు. యంత్రాలు తెచ్చుకుంటే చాలన్నారు. ఫ్లడెడ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలను సూచించారు. ఇక్కడ ఎంఎస్ఎంఈలో పరిశ్రమలు ఏర్పాటు చేయించే బాధ్యత ఆనం రామనారాయణరెడ్డిదే అని అన్నారు. రైతులను పారిశ్రామికవేత్తలని చేయాలని.. భూమి మీది అని.. మీరూ నానో పార్కులు తీసుకుని పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఆడబిడ్డలు బాగా చదువుకున్నారని... మీరు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### ఇంకా పరిశ్రమలు వస్తాయ్

ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా కూడా నా రాజధాని అమరావతి అని చెప్పుకోవాలన్నారు. దగదర్తిలో త్వరలోనే ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు, రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు, పరిశ్రమలు వస్తుంటే ఇంకేమి కావాలన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయని... ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. శ్రీశైలం నీటిని నెల్లూరుకు ఇచ్చిన తరువాతే తమిళనాడుకు వెళ్లాలని ఎన్టీఆర్ పట్టుబట్టారన్నారు. అందుకే సోమశిలకి నీరొస్తుందన్నారు. కండలేరు కూడా ఆయనే నిర్మించారని తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతందన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు ఇస్తున్నామన్నారు. మొదట పించన్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దివ్యాంగులపై అత్యంత ప్రేమ చూపిన పార్టీ టీడీపీ, ఎన్డీఏ అని చెప్పుకొచ్చారు. ఒక ప్రాంతంలో వంద మంది ఉంటే, బాగా పేదరికంలో ఉన్నవారి బాధ్యతను ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇరవై మంది అన్నీ చూసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకున్నారు

- మొదటిపేజీ తరువాయి

మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు.

### సీఎం చంద్రబాబు విజన్‌తో ముందుకు...

కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టుగొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టున ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

### ఆ పనులు త్వరలో పూర్తి చేస్తాం

'సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్ర్యం పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది. రక్షిత నీరు ఇప్పుడు చాలా ప్రాధాన్యంగా మారింది. జలజీవన్ మిషన్ కింద రూ. 29 వేలకోట్లకు అనుమతి ఇచ్చారు. 2028 వరకు ఈ పనులు పూర్తి చేస్తాం. ఇంకా రూ.57 వేలకోట్లు మనకి అవసరం ఉంటుంది. కేంద్రం నిధులు లేకపోతే మన రాష్ట్రం నడపలేమా. నిన్న సమీక్షలో ఈ అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చించాం. డిప్యూటీ సీఎం , ఇతర అధికారులు మానిటరింగ్ చేసేలా వార్ రూమ్ పెట్టాలని చెప్పాం. ఏపీలో పడే వర్షం వల్ల వచ్చే నీరు ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై ఆలోచనలు చేయాలి. ఎన్నికల్లో గెలవడం కోసం వార్ రూమ్‌లు పెడుతున్నాం. కానీ మాకు ఓట్లకన్నా.. ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యం. మంచి నీటి సమస్య తీర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఫిల్టర్ బెడ్స్ చాలా దారుణంగా ఉన్నాయంటే... అది బాధ్యత రాహిత్యం 13,326 పంచాయతీల్లో వీటిపై దృష్టి పెట్టాలని చెప్పాం. ఆర్వో ప్లాంట్‌తో నీటి వ్యాపారం చేస్తున్నారు. అందులో ప్రమాణాలు ఎవరూ పాటించడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి... మంచి నీరు అందించేలా చూడాలి. వాటర్ వార్ రూమ్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయాలి. నీటి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రచారం చేయాలి. నీటి విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.. నీటిని వృథా చేయకండి' అని పవన్ కల్యాణ్ సూచించారు.

**ఏపీలో ఆదర్శవంతంగా ఉపాధి హామీ పథకం: శశిభూషణ్**

ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసిన అధికారి శశిభూషణ్ మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతోమందికి ప్రభుత్వం ఆసరా కల్పిస్తుందని తెలిపారు.మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుంటూ ఉపాధి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఏపీలో ఆదర్శవంతంగా ఉపాధి హామీ పథకం కొనసాగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలతో ఈ పథకంలో చాలా మార్పులు చేశామని తెలిపారు. మొక్కుబడి పనులు కాకుండా ఫలితాలు కనిపించే పనులు చేపట్టామని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయడం ద్వారా అభివృద్ధి కూడా ఆవిష్కృత మవుతుందని తెలిపారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు రూ. 86 వేల కోట్లు ఖర్చు అయితే.. ఏపీలోనే రూ. 10వేల కోట్లు ఖర్చు అయ్యాయని అన్నారు. వచ్చే ఏడాది మరింత ఆదర్శంగా ఉండేలా ఏపీలో పనులు చేపట్టి, అభివృద్ధి చూపిస్తామని అధికారి శశిభూషణ్ వెల్లడించారు.

## మోదీ గారు.. ఈసారైనా అమరావతి కట్టేనా.. లేక మళ్ళీ మట్టేనా..

ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

### ప్రధాని సభకు 5 లక్షల మంది..


కాగా ప్రధాని సభకు దాదాపు 5 లక్షల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రాజధానికి తరలివచ్చే ప్రజల కోసం రవాణా వసతి కల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాజధానికి వచ్చే ప్రజల కోసం 8 వేల బస్సులు ఏర్పాటు చేసింది. రాజధాని చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాల నుంచి భారీగా జనం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసింది. ఈ 8 జిల్లాలకు మొత్తం 6,600 బస్సులు కేటాయించింది. మిగిలిన జిల్లాల్లోని 120 నియోజకవర్గాలకు 1400 బస్సులు ఏర్పాటు చేసింది. గురువారం రాత్రికి సంబంధిత గ్రామాలకు బస్సులు చేరుకోనున్నాయి. ఒక్కో బస్సుకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఇన్ ఛార్జిగా ప్రభుత్వం నియమించింది. సభకు జనాలను తీసుకెళ్లి తిరిగి ఇంటికి చేర్చే బాధ్యత ఇన్ ఛార్జులకు అప్పగించింది. ఏర్పాట్ల పర్యవేక్షణకు మండలానికి ఒక అధికారికి ఇన్ ఛార్జి బాధ్యతలు అప్పగించింది. బస్సులు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించింది. రాజధానికి వెళ్లే ప్రజలకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సదుపాయం కల్పించింది. వేసవి దృష్ట్యా సభకు వచ్చే ప్రజలకు మజ్జిగ, ఓఆర్ఎస్, పండ్లు పంపిణీకి ఏర్పాట్లు చేసింది. జిల్లాల పౌరసరఫరాల శాఖాధికారులకు ఆహారం సరఫరా బాధ్యత ప్రభుత్వం అప్పగించింది. సభకు వచ్చే మార్గాల్లో ఆరోగ్య కేంద్రాలు, సభా గ్యాలరీల్లోనూ ఆరుగురు సిబ్బందితో కూడిన వైద్య బృందాలను ప్రభుత్వం సిద్ధం చేసింది.




## భారత్‌కు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలీకృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు.

## కులగణనలో దేశానికే ఆదర్శం..



**హైదరాబాద్:** జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## తెలుగులో జవాబులు..

## మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్–1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి" అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు..

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో కర్రెగుట్టలో పై భాగంలో బేస్ క్యాంపు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ క్యాంప్‌లో 10 వేల మంది సిబ్బంది భాగం అవుతారని సమాచారం. ఇప్పటికే ఈ క్యాంపు సమీపంలో భారీ సెల్ టవర్స్ నెలకొల్పారు. అలాగే.. బేస్ క్యాంపు వద్దకు డాగ్ స్క్వాడ్, మైన్ ప్రూఫ్ చేరుకోగా.. భారీగా ఆయుధాలలను తరలించారు. కర్రేగుట్టలోని దోబి కొండ నీలం సారాయి కొండలను పూర్తిగా సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే ఈ పది రోజుల్లో మావోయిస్టుల జాడ లభ్యం కాకపోవడం గమనార్హం. ఒకవైపు కర్రెగుట్టని మావోయిస్టులు ఖాళీ చేసి సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయి ఉంటారని ఏజెన్సీలో ప్రచారం భారీ ఎత్తున జరుగుతోంది. మరోవైపు భద్రతా బలగాలు మాత్రం మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెల్టర్ జోన్లను బలగాలు గుర్తించాయి. దీంతో భూగర్భంలో రహస్య స్థావరాలలో దాక్కుని ఉంటారని భావిస్తున్నాయి. అందుకు నిటారుగా ఉన్న కర్రెగుట్టలే కారణమని చెబుతున్నాయి. ఈ క్రమంలో.. మావోయిస్టులు స్థావరాల నుండి బయటకి వచ్చే వరకు వేచి చూడాలని భావిస్తున్నాయి.

## ఖరీఫ్ సీజన్‌లో పండించే

# అంతర పంటల సాగు లాభదాయకం

### వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్



**కల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**

ఖరీఫ్ సీజన్‌లో పండించే అంతర పంటల సాగు రైతులకు ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ అన్నారు. పులిచెర్ల మండలం మంగళంపేటలో రైతులకు ఖరీఫ్ సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించడం వల్ల భూములు సారవంతమైన పంటలను అందిస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించడానికి రైతులు భాగస్వామ్యం కావాలి . ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల్లో అంతర పంటలతో నవధాన్యాల సాగు లాభదాయకమని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల సాగు రైతులకు, పిల్లలకు ఆహారంగా తయారు చేయడం వల్ల భావితరాల భవిష్యత్తుకు బాగుంటుందని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కలిగి పంటలు పండించాలన్నారు. అనంతరం సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మధు, నాయకులు మురవత్ భాషా, మునిరత్నం, వి.హెచ్. ఏలుమని చంద్ర వివోఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# పౌల్ట్రీ రంగం ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
జిల్లాలో రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పశుసంవర్ధక శాఖ అధి కారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆరిఫ్‌తో కలిసి పౌల్ట్రీ రంగంలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఆసక్తి ఉన్న రైతులతో జిల్లాకలెక్టర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంతోపాటు పాడి పరిశ్రమ,పౌల్ట్రీ రంగాల ద్వారాఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కునేందుకు కృషి చేయాలన్నారు. పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారంతో ముందుగా పౌల్ట్రీరంగంలో విజయవంతమైన రైతులతో తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు పౌల్ట్రీ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం నిమిత్తం బ్యాంకర్లతో సమా వేశం నిర్వహించి ఆర్థిక సాయం అందిం చేందుకు చర్యలు చేపడతామని ఇందుకు అవసరమైన డిపిఆర్‌లను రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఏడిల ద్వారా వారి పరిధిలో ఉన్న రైతుల్లో పాడి పరిశ్రమ మరియు పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని అందుకు అనుగుణంగా అవసరమైన ఆర్థికసాయం అంశంపై బ్యాంకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు జిల్లాస్థాయిలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఈసీ మెంబర్ రమేష్ మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులు మాత్రమే ఈ రంగంలో రాణించగలరని వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను మాసంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఈసి జోనల్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, యాదమరి బంగారు పాల్యం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.





# భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో
# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ నందు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.. ఈ సమావేశాన్ని ఉద్దేశించి భారతీయ అంబేద్కర్ సేన నాయకులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవిత సుదీర్ఘకాలం బాంబే కార్మిక మురికివాడలో నివసించిన అంబేద్కర్, తన జీవిత అనుభవంతో తాను వైస్రాయ్ కౌన్సిల్లో కార్మిక సంక్షేమ సభ్యుడిగా (1942-46) ఉన్న కాలంలో కేవలం నాలుగు సంవత్సరాలలో కార్మిక సంక్షేమానికి నిర్మాణాత్మకంగా కృషి చేశారని చెప్పారు. వైస్రాయ్ కౌన్సిలలో కార్మిక సంక్షేమ సభ్యత్వంతో పాటు ఆయన పర్యవేక్షణలో జలవనుర్లు విద్యుత్ తో సహా 16 కేంద్ర మంత్రిత్వ విభాగాలు ఉండేవి. అంతర్జాతీయ కార్మిక సంఘ (ఐ ఎల్ వో) సిఫారసుల మేరకు ఆయన ఎన్నో కార్మిక సంక్షేమ చట్టాలు రూపొందించి అమలు చేశారని, ప్రశంసించారు. కార్మిక సంక్షేమమే ధ్యేయంగా 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపించారు. అప్పటికి 14 గంటలుగా ఉన్న కార్మికుల పని వేళలను 8 గంటలకు తగ్గించారు అన్నారు. ఇది ఆనాటికి ఈనాటికి ఏనాటికి విప్లవాత్మకమైన చర్య అన్నారు. ఫ్యాక్టరీల చట్టం 1945లో అమలులోకి తెచ్చారు. గనుల చట్టాన్ని సవరించి గని కార్మికులకు సౌకర్యాలు భద్రత పెంచి వారి జీవితాలకు కుటుంబాలకు రక్షణ భద్రత కల్పించారు అని అన్నారు. ప్రభుత్వ రంగ కార్మికులతో పాటు ప్రైవేటురంగా కార్మికులు బాధ్యత కూడా ప్రభుత్వం స్వీకరించాలని, కార్మికులలో వర్గాలు ఉండకూడదని, వారికి సామాజిక భద్రతను సాంఘిక బీమా, సాంఘిక సహాయం రూపంలో కల్పించాలంటారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులు మృతి చెందిన గాయపడిన నష్టపరి హారం చెల్లింపు విధానాన్ని(వర్క్ మెన్ కాంపెన్సేషన్ ) ప్రవేశ పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. కార్మిక సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాజ్యాంగంలోని 43వ అధికారణ కార్మికుల జీవనానికి సరిపోయే వేతనాన్ని ఇతర ఉద్యోగ భద్రతలను కార్మికులకు కల్పించింది బాబాసాహెబ్ అని తెలిపారు. అంతేకాదు కార్మిక సంక్షేమం కోసం రాజ్యాంగంలో అనేక అధికరణలు తీసుకుని రావడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరోజు పోరాడిన పోరాట పటిమా అని ప్రశంసలు కురిపించారు. ఈరోజు భారతదేశంలో ఉన్న టువంటి ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ బ్రతుకు గలుగుతున్నారంటే ఆరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ పోరా డిన పోరాటం కృషి ఫలితమే అని పేర్కొన్నారు.. ఈ కార్యక్ర మంలో, జిల్లా నాయకులు నాగరాజు, జిల్లా నాయకులు శంకరప్ప, మండల నాయకులు నాగభూషణం, బాస్ నాయకులు శంకరప్ప, బాస్ మండల నాయకులు గంగాధరం, మండల నాయకులు కళ్యాణ్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.



# మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు
# 3.5 లక్షల విలువైన మోటార్ సైకిళ్ళు స్వాదినం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 01**
చిత్తూరు జిల్లా కుప్పం రూరల్ సర్కిల్ పత్రికా విలేకరులకు, కుప్పంరూరల్ సర్కిల్ పోలీస్ వారు తెలియజేయడం, ఏమనగా, గుడుపల్లి మండలంలో ఏప్రిల్ 28,29వ తేదీలలో జరిగిన వరుస మోటార్ సైకిల్ల దొంగతనముల గురించి వాహనదారులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కుప్పం ఎస్‌డిపిఓ, బి. పార్థసారధి ఆదేశాల మేరకు, కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ జె.మల్లేశ్ యాదవ్, గుడిపల్లి పిఎస్-ఎస్ఐడి. శ్రీనివాసులు మరియు ఐడి పార్టీ సిబ్బందిచే ప్రత్యేక బృందం ఏర్పరచి ఈ కేసు దర్యాప్తు ప్రారంభించబడినది. నేరస్తులు వివరాలు, పట్టుబడిన విధానం:1) ఎస్.సతీష్ కుమార్, సతీష్,వ.30 సం.లు,తండ్రి పేరు శరవణ, కులం వన్యకుల క్షత్రియ, మోడల్ కాలనీ, దళవాయికొత్తపల్లి పంచాయితీ, కుప్పం మండలం చిత్తూర్జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. సెల్ నెంబర్ 7660085935. దర్యాప్తు కొనసాగుతుండగా ఈ రోజు అనగా ఏప్రిల్ 01వ తేదీ, ఉదయం సుమా రు 8.00 ఉదయం గుడుపల్లి మండలం, కుప్పం -కే జిఎఫ్ రోడ్డు, పొగురుపల్లి గ్రామం పొగురుపల్లి క్రాస్ వద్ద ఎస్.ఐ గుడుపల్లి పి ఎస్, తోసిబ్బంది. వాహన తనిఖీ చేయుచుండగా, పై కనిన వ్యక్తులు ఒక ద్విచక్ర వాహన ములలో వస్తూఉండీ, పోలీసులు ను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని వారి వివరములు అడుగగా, వారు చేసిన దొంగ తనములు గురించి చెప్పి, తాము గుడుపల్లి మండ లం, పలుప్రాంతాల్లో నేరములు చేసినట్లు ఒప్పుకొన్నారు. సదరు పై వ్యక్తీ గురించి సి సి టి ఎన్ ఎస్ లో తనిఖీచేయగా అతని పై Cr No%µ%s1).318/2020 U/s 397 IPC of Ramakuppam P.s, 2). 174/2020 U/s 379 IPC(Chain Sna ching) of Gudupalli P.S, 3).118/20 21 U/s 341,342,363, 395,397 IPC The 34 IPC of Gudupalli P.S., 4). 82/2021 U/s 384 IPC of Kuppam UPS. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయి ఉన్నాయి. ముద్దాయిల నుండి స్వదీన పరుచు కొన్న మోటార్ సైకిళ్ళు: 1.రాయల్ ఎన్ఫీల్డ్ వాహన-02 పై కనిన 02 మోటార్ సైకిళ్ళ విలువ సుమారు 3,50, 000/- రూపాయలుకలదు. పైకనిన ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడమైనది. అంతట చిత్తూరు జిల్లా ఎస్ పి ఈ కేసు చేదించినందులకు, కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ జె. మల్లేశ్ యాదవ్, గుడిపల్లి పిఎస్- ఎస్ఐ శ్రీనివాసులు, ఐడి పార్టీ సిబ్బందిని అభినందించడమైనది



# కుప్పంలో కార్మిక దినోత్సవ వేడుకలు

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పం పట్టణంలో మే ఒకటవ తారీఖున కార్మిక, కర్షక శ్రమ జీవులు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కడా పీడి వికాస్ మరమ్మాత్ పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి షాదీ మహల్ వద్దకు చేరుతున్నారు. అనంతరం కార్మిక దినోత్సవ ప్రత్యేకతను వివరిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రమజీవుల జీవితాలలో వెలుగులు నింపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కార్మిక సమస్యలపై ఆరా తీస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పురపాలక సంఘ అధ్యక్షులు సెల్వరాజు, మాజీ ఎంపీపీ సాంబశివం, డీకే పల్లి మణి తదితరులు పాల్గొన్నారు.





# పహల్గాం మృత్యు బాధితులకు
# ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు.



**వి.కోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే01:**
వీకోట మండలం, వీకోట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో నేటి సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి ఇటీవల పహల్గామలో జరిగిన తీవ్రవాదుల కాలపుల్లో మృతి చెందిన బాధితులకు కొవ్వొత్తులతో నివాళులు తెలుపుతూ, చనిపోయిన వారిని స్మరించుకుంటూ, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ, భారతీయులం మనమందరం ఆర్మీకి సపోర్ట్ చేయాలి అంటూ జై భారత్ మాత జై ఆర్మీ అంటూ నినాదాలు చేస్తూ చనిపోయిన వారికి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పలమ నేరు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, మండల ప్రెసిడెంట్ సోమశేఖర్ జనసేన మండల ప్రెసిడెంట్ బాబు ఆర్ఎస్ఎస్ కార్యవర్ ధనంజయ బిజెపి ప్రచార కార్యదర్శి బంగారు రెడ్డి రవికుమార్ జనసేన ప్రచార కార్యదర్శి ధనంజయ, సాంబమూర్తి షణ్ముగం మహేంద్ర మరియు కూటమి ప్రభుత్వ నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న
## కొత్త పేట ఇంచార్జి అప్పు (ముకేశ్ ) సచివాలయ సిబ్బంది



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం పిఎ మనోహర్, మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కొత్త పేట ఇంచార్జి అప్పు (ముకేశ్ )13వ వార్డ్‌లో జయరాం రాజు కుమారుడు శేఖర్ అనే వ్యక్తి డయాలసిస్ వ్యాధితో బాధపడుతుంటే అతనికి 10,000/-రూపాయల పెన్షన్‌ను గురువారం రోజు శేఖర్‌కి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు ధన్యవాదములు తెలియజేసుకొంటూ, 13,14, 15 వార్డ్‌కు చెందిన వృద్దులు, విడో, వికలాంగులకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ ను అందించడం జరిగింది. ఈ పెన్షన్ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మునెప్ప తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్, బూతు ఇంచార్జ్ మణి, 13వ పార్టీ అధ్యక్షులు లోకేష్, నాటర్ కృష్ణ,మహేంద్ర, సచివాలయం సిబ్బంది. జయరాం రెడ్డి,అమర్నాథ్ రెడ్డి, మేడం మాధవి, మేస్త్రి అనిల్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం.
## మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 01:**
పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి అన్నారు గురువారం మే 1వ తేదీ గురువారం వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అమరావతి పనులను ఆపేయడం జరిగింది, మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో మే రెండవ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పనులను పునర్ ప్రారంభిస్తారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధి ఆకాంక్షించే ఒక శక్తి అని మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు
## పైనేని మురళి

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 01:**




ఎస్ఆర్ పురం మండలం వివిపురం సచివాలయంలో టిడిపి యువ నాయకుడు పైనేని మురళి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు పైనేని మురళి మాట్లాడుతూ శ్రమిద్దాం శ్రమని గౌరవిద్దాం చెమటచుక్క విలువను కాపాడుకుందాం కలసికట్టుగా మన హక్కులకై పోరాడుదాం అని తెలిపారు అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు పైనేని మురళి ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.